
**ఈవారం కథ**



# కాలింగ్ బెల్

◆ ఇ.టి. రామారావు ◆

## కాలింగ్ బెల్ మ్రోగింది!

మృదు మధురంగా కర్ణ పుటాలను స్పృశిస్తున్న ఆ శబ్ద తరంగాల శ్రావ్యతను ఆస్వాదిస్తూ తలుపు తీయాలన్న ఆలోచన కూడా లేనట్లు అలాగే పడుకొని వుండి పోయింది అపర్ణ. ఆ కాలింగ్ బెల్‌ను అపర్ణ స్వయంగా ఎగ్జిబిషన్‌లో కొనుక్కొంది. సంగీత స్వరాల మేళవింపుతో మనసుని ఆహ్లాదపరిచే విధంగా శబ్దం చేస్తుంది ఆ కాలింగ్ బెల్.

ఈసారి తలుపు మీద దబదబా బాదిన చప్పుడు!

అపర్ణ చివుక్కున లేచి నిలుచుంది. అప్రయత్నంగా ఆమె కళ్లు వాల్ క్లాక్ మీదికి వెళ్లాయి. పదిగంటలు... అసహాలంగా నిట్టూర్చి గబగబా వెళ్ళి తలుపు తీసింది అపర్ణ.

"ఏమిటి అప్పుడే నిద్రా?" లోనికి వస్తూ అడిగాడు దివాకర్. అపర్ణ మాట్లాడకుండా అతని చేతిలో నుండి బ్రీఫ్‌కేసు అందుకొని వెనక్కి తిరిగింది. ఆమె తల నిండా తురుముకున్న మల్లెపూల వాసన గుప్పుమంది. తెల్లటి సిల్కు చీర పాము కుబుసంలా ఆమె తనువుని అలంకరించి వుంది. దివాకర్‌కి ఆ కొత్త చీరను చూడగానే గుర్తుకొచ్చింది.

ఈ రోజు అపర్ణ పుట్టిన రోజు. ఫ్యాక్టరీ నుండి తనని ఈ రోజు ఐదింటికల్లా ఇంటికి రమ్మని, గుడికి, సినిమాకి వెళ్లాలని ఉదయం భార్య మరీ మరీ చెప్పిన విషయం అప్పుడు గుర్తు కొచ్చింది. భార్య మౌనానికి కారణం గ్రహించగలిగాడు.

భార్య భుజం మీద చెయ్యి వేసి నడుస్తూ, "సారీ అపర్ణా... నీ విషయమే మర్చిపోయాను. ఒక పెద్ద కాంట్రాక్టుకి టెండర్స్ సబ్మిట్ చేయడానికి రేపే ఆఖరి రోజు. అవన్నీ ఫైనలైజ్ చేయటంలో చాలా బిజీగా వుండిపోయాను. రేపు వెళదాంలే సినిమాకి" అని చెప్పి డ్రస్సు మార్చుకోవటానికి బెడ్‌రూంకి నడిచాడు.

అపర్ణ భారంగా నిట్టూర్చింది. ఆమె మనసు బాధతో విలవిలలాడింది.

"సారీ అని సులభంగా పలికి సర్దుకున్నాడు! తన పుట్టిన రోజుని కూడా మర్చిపోయేటంతగా మారిపోయాడు దివాకర్... యాంత్రికమైన ఈ జీవితంలో కనీసం ఈ రోజన్నా తన మనసుని ఆహ్లాదపరిచే విధంగా భర్త ప్రవర్తిస్తాడని ఈ రోజు కోసం ఎంతగా ఎదురు చూసింది తను...

● ● ●

**"ఎమిటి అప్పుడే నిద్రా?" లోనికి వస్తూ అడిగాడు దివాకర్.**

● ● ●

కానీ తన ఆశలకు భిన్నంగా మామూలుగా, అతి సామాన్యంగా అన్ని రోజుల్లాగానే గడిచి పోతున్నది ఈ రోజు కూడా!" అనుకుంటూ డైనింగ్ టేబిల్ మీద భోజనం వడ్డించసాగింది.

"నువ్వు భోంచెయ్యి అపర్ణా!" భార్య తనకొక్కనికే వడ్డించటం గమనించి దివాకర్ అడిగాడు.

"కడుపు నిండిపోయింది లెండి!" ముభావంగా సమాధానమిచ్చింది అపర్ణ. ఎంత దాచుకోవాలని ప్రయత్నించినా ఉక్రోషం దానంతట అదే బయటికొచ్చింది ఆ మాటల రూపంలో.

దివాకర్ కూడా ఏదో ఆలోచనల్లో పడిపోయి మరి రెట్టించలేదు.

హడావిడిగా భోజనం పూర్తిగావించి బెడ్ రూంలోకి వెళ్లిపోయాడు. ఉబికి వస్తున్న కన్నీళ్లను బలవంతాన నిగ్రహించుకుంటూ వంటిల్లు సర్ది లైట్లన్నీ ఆపి తనూ బెడ్ రూంలోకి వెళ్ళింది అపర్ణ. కళ్లకి చేతులు అడ్డం పెట్టుకొని మంచం మీద వెల్లకిలా పడుకొని వున్న దివాకర్ భార్య రాకను గమనించి, "ట్యూబ్ లైటు ఆఫ్ చేసి బెడ్ లైట్ వెయ్యి" అన్నాడు. అపర్ణ ఆ పని చేసి వెళ్లి తన మంచం మీద పడుకుంది.

దివాకర్ తన మంచం మీద నుండి ఆమె ప్రక్క మీదికి దొర్లి ఆమె నడుంమీద చెయ్యి వేసి తన వైపుకి త్రిప్పుకునే ప్రయత్నం చేసాడు. భర్త చేతిని విసురుగా తోసి "వెళ్లి మీ మంచం మీద పడుకోండి దయచేసి" అన్నది అపర్ణ అతని వైపుకి తిరగకుండానే.

"ఈ రోజు వేసిన టెండరు మనకే వస్తే ఎంత

లాభం వస్తుందో తెలుసా... దాదాపు రెండు లక్షలు అన్నాడు దివాకర్. తను కావాలని ఆలస్యం చేయలేదనీ, డబ్బు సంపాదించే ప్రయత్నాలే అవరోధం కల్పించాయనీ చెప్పటం అతని వుద్దేశ్యం కావచ్చుకాని ఆ మాటలు అపర్ణకు చిర్రెత్తేలా చేసాయి. తన పుట్టిన రోజుని నిర్లక్ష్యం చేసి తన సరదాలను, సంతోషాలనీ అణిచి వేసింది కాక ప్రక్క మీద చేరి లాభ నష్టాలను గురించి లెక్కలు చెబుతున్న దివాకర్ మీద ఆ క్షణంలో అంతులేని కోపం వచ్చింది అపర్ణకు. సున్నితత్వం అనేది ఈ మనిషిలో చచ్చిపోయిందా? ఆలశ్యంగా వచ్చాడే అనుకో! తనను బుజ్జగించి, కాస్త బ్రతిమాలుకొని క్షమాపణలు చెప్పుకుని వుంటే ఎంత బావుండేది. ఇంతసేపు తను అనుభవించిన బాధను, కోపాన్ని మర్చిపోయి ఈ రాత్రిని ఆనందంగా గడిపి వుండేది భర్తతో కాని అతను తన ఆశలకు భిన్నంగా ప్రవర్తిస్తున్నాడు. అదే అపర్ణ ఆవేదనకు కారణం.

• • •

**ప్రేమించిన వ్యక్తి సమక్షంలో పుట్టినరోజు ఇంత ఆనందంగా వుంటుందని నాకు ఈ సంవత్సరమే తెలిసింది.**

• • •

అపర్ణ ఆలోచనలను, మనసుని ఏ మాత్రం పట్టించుకోనట్లు దివాకర్ ఆమెను బలవంతంగా తన వైపుకి త్రిప్పుకున్నాడు. ఆమె భుజాల చుట్టూ తన చేతులు బిగించి ఆమె ఎత్తయిన గుండెలను తన ముఖంతో రుద్దాడు. అతన్ని నెట్టాలని, అపర్ణ విశ్వప్రయత్నాలు చేయసాగింది. దివాకర్ ఆమెను మరింత గట్టిగా తనకు హత్తుకుంటూ తన ముఖాన్ని ఆమె ముఖం దగ్గరకు చేర్చి ఆమె అధరాలను తన పెదాలతో అందుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఇంకో రోజైతే అతని ఆవేశానికి, చిలిపితనానికి పరవశించిపోయి అతనికి ఎంతో సహకరించి వుండేది అపర్ణ. కాని ఈ రోజు ఆమె మానసిక పరిస్థితి అందుకు భిన్నంగా వుంది.

ఆమె మనసు, శరీరం ఏవీ స్పందించటం లేదు. తన యిష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా



భర్త తన కోరిక తీర్చుకునే ప్రయత్నం చేయటం అమెకు చెప్పలేనంత కోపాన్ని, బాధని కలిగిస్తున్నది.

"వదలండి ప్లీజ్! నాకిప్పుడు మూడ్ లేదు!" చిరాకుగా అన్నది.

అయితే దివాకర్ ఆమె మాటలు పట్టించుకునే స్థితిలో లేడు. అతని శరీరం ఉద్రేకంతో కంపించిపోతూ వుంది. అతని చేతులు ఆమె గుండెల ఎత్తులను తమకంగా తడుముతూ విపరీతంగా అల్లరి చేస్తున్నాయి.

"ఇంకా మూడ్ రాలేదా?" అమె పిరుదులపై చేతులు వేసి తన నడుంకు హత్తుకుంటూ నవ్వుతూ అడిగాడు. ఆమె తనువు వెదజల్లే సువాసనల ముందు ఆమె తల్లోని మల్లెపూల పరిమళం చిన్నబోతూ వుంది. కొద్ది క్షణాల్లో ఆమెను అక్రమించుకొని తన ఆవేశాన్ని చల్లార్చుకున్నాడు దివాకర్... ఆ తర్వాత తన మంచం మీదికి వెళ్ళి పడుకున్నాడు. పది నిముషాల్లో అతడు గాఢ నిద్రలోకి జారిపోయాడు.

తన వంటిని విడిచి పోయిన చీర, జాకెట్టు ధరించి తన మంచం మిద పడుకొని వుంది అపర్ణ. ఆమె కళ్ళు అశ్రుధారలను వర్షిస్తున్నాయి. మనసులో విషాదతరంగాలు కల్లోలాన్ని సృష్టిస్తుండగా అచేతనంగా వుండిపోయింది. అప్రయత్నంగా అమె మనసులో 'అతడు' మెదిలాడు. మూడేళ్ల క్రితం తన పుట్టిన రోజున 'అతడు' చేసిన అల్లరి, ఆ చిలిపితనం అపర్ణ మనసులో ఆ క్షణంలో మెదిలాయి!

✪ ✪ ✪ ✪ ✪

"విష్ యు హ్యాపీ బర్త్ డే బేబీ!"

అపర్ణ చేతికి గులాబీ పువ్వును అందిస్తూ చెప్పాడు అతడు. తన పట్ల అతడి కళ్లల్లో కనిపిస్తున్న అరాధనకి, ప్రేమకి అపర్ణ మనసు ఆనందంతో పరవశించింది. అతడి భుజం మీద తల వాల్చి ఆప్యాయంగా అతన్ని హత్తుకుంది అపర్ణ.

"ప్రేమించిన వ్యక్తి సమక్షంలో పుట్టిన రోజు ఇంత ఆనందంగా వుంటుందని నాకు ఈ సంవత్సరమే తెలిసింది" అన్నది అపర్ణ.

అతడు అల్లరిగా నవ్వాడు.

"నిన్ను బర్త్‌డే సూట్‌లో చూడాలని వుంది బేబీ!" అమె ముఖం దగ్గరికి తన పెదాలను చేరుస్తూ అన్నాడు. అతడి మాటల్లోని చిలిపితనానికి ఆమె తనువు సన్నగా కంపించింది.

"ఏయ్! ఏమిటా మాటలు?" అంటూ అతని గుండెల్లో తల దాచుకుంది అపర్ణ. ఆప్యాయంగా ఆమె తలపై ముద్దు పెట్టాడు అతడు. అతడి నిగ్రహానికీ, మంచితనానికీ అపర్ణ చలించిపోయింది. ఆ గదిలో తామిద్దరూ తప్ప ఎవరూ లేరు. అతనంటే తనకు వల్లమాలిన ఇష్టం, ప్రేమ. అతడి మాటలన్నా, అతడి సన్నిధి అన్నా పడి చస్తుంది తను. అతను కోరితే దేనికైనా అభ్యంతరం పెట్టే స్థితి దాటిపోయింది తన మనస్సు. కాని దాన్ని అతడు అవకాశంగా తీసుకోకుండా సంస్కారవంతంగా ప్రవర్తించడం ఆమెకు ఎంతో ఆనందం కలిగించింది. అతడిపై యిష్టం రెట్టింపయింది.

"ఐ లవ్ యూ! డియర్!" అంటూ అతడి పెదాలపై సుతాలంగా ముద్దు పెట్టింది అపర్ణ.

"మరి యీ మాట మీ నాన్న గారితో చెప్పి మన పెళ్ళికి ముహూర్తం పెట్టిస్తే ఈ ముద్దులతో ఆగవలసిన పనే వుండదు కదా!" అన్నాడు అతడు.

"నా పెళ్లి గురించి మా నాన్న ఆలోచనలు, ఆశలు చాలా ఎక్కువ స్థాయిలో వున్నాయి. మన పెళ్లికి అయన ఎలాంటి పరిస్థితులలోనూ అంగీకరించడని నా నమ్మకం. ఆయన ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా నీతో తప్ప యింకొకరితో జీవితాన్ని పంచుకునే ప్రశ్నేలేదు డియర్! ఇది నా నిర్ణయం" స్థిరంగా చెప్పింది అపర్ణ. అతడు ఆప్యాయంగా అపర్ణను గుండెలకు హత్తుకున్నాడు.

అపర్ణకి అతడితో పరిచయం జరిగి దాదాపు సంవత్సరం అయింది. ఆ పరిచయం అతి త్వరలోనే ప్రేమగా పరిణామం చెందింది. అతడిని గాఢంగా ప్రేమించసాగింది. తన అంతస్తుకి ఏ మాత్రం సరితూగని వ్యక్తి. అనే కారణంగా తండ్రి తమ ప్రేమను ఆమోదించ

• • •
అమె కళ్ళు అశ్రుధారలను వర్షిస్తున్నాయి.
• • •



## మరో ప్రయత్నం

'మనోజ్ కుమార్' తన కొడుకు 'కునాల్ గోస్వామి' హీరోగా మరోసారి చిత్రాన్ని నిర్మించాలని ఏర్పాట్లు చేస్తున్నాడు. ఒకప్పుడు 'క్రాంతి'లో బాలనటుడిగా వేశాడు. ఆ తరువాత ప్రకాష్ మెహ్రా గోస్వామిని హీరో చేస్తూ 'ఘుంఘ్రూ' నిర్మించాడు. సరిగ్గా పండలేదు. ఆ తరువాత అతను మీనాక్షి, శ్రీదేవిల ప్రక్క నటించినా, ఆ చిత్రాలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి. మరి ఈసారి ఏమవుతుందో చూడాలి!



## భారతీయ చిత్రంలో విదేశీ 'చింపాజీ'

ప్రస్తుతం నిర్మాతల దర్శకుల దృష్టి హీరో హీరోయిన్లకంటే జంతువుల మీదే ఎక్కువగా వుంది. ఎందుకంటే జంతువులు నటించిన సినిమాలన్నీ విజయవంతమయ్యాయి. 'ఇంద్ర కుమార్' దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రాజా'లో 'సంజయ్ కపూర్, మాధురీ దీక్షిత్'లతో పాటు రోమ్‌నుంచి ఒక చింపాజీని రప్పించి, దానికి ఒక ప్రధాన పాత్రను ఇస్తున్నాడు. విశేషమేమంటే అనుభవం వున్న ఆ చింపాజీగారు, ప్రతి షాటును ఒకే టేకులో ఒప్పిస్తోందట. విదేశీ చింపాంజీ కదా!

ఈవారం కథ

అతడి పెదాలపై సుతారంగా ముద్దు పెట్టింది అపర్ణ.

డన్న నిజాన్ని కూడా ఆమె మర్చిపోయేది. అతని సమక్షంలో గంటలు క్షణాల్లా గడిచిపోయేవి. అతని అనురాగం, తన పట్ల అతని ఆరాధనా భావం, అభిమానం ఆమెను మైకంలో వుంచేశాయి. ఎన్నోసార్లు అతడు ఆమె అందాన్ని, అంగాంగాలను కవిత్వం రూపంలో వర్ణిస్తుంటే ఆ భాషకు, భావానికీ ఆమె మనసు అదుపు తప్పిపోయేది. అతడి స్పర్శ ఆమె శరీరంలో కోటి ప్రకంపనాలను సృష్టించేది. అతడిని చూస్తేనే చాలు ఆమె మనసు వశం తప్పిపోయేది. ఆ ప్రభావం ఆమె శరీరంపై విపరీతంగా వుండేది. అతడి చిరునవ్వు, కనుచూపు, మాట ఆమె తనూలతను కోర్కెల కుంపటిలా చేసేవి. కాని అతడు మాత్రం ఎంతో నిగ్రహంగా, సంస్కారవంతంగా ప్రవర్తించేవాడు. అతడిపై ఆమెకు మరింత యిష్టం పెరగడానికి యిదొక కారణం అయింది.

అపర్ణ ప్రేమ విషయం తెలుసుకున్న తండ్రి మండిపడ్డాడు. ససేమిరా ఈ పెళ్ళికి అంగీకరించనని తెగేసి చెప్పాడు. తన మాట కాదని అతడినే పెళ్ళి చేసుకుంటే తన ఆస్తిలో ఒక్క నయాపైసా కూడా యివ్వనని బెదిరించాడు. అలాంటి గర్భ దరిద్రుడిని చేసుకుంటే అడుక్కు తినవలసి వస్తుందని శపించాడు. అపర్ణ యివన్నీ లక్ష్య పెట్టలేదు. ఆస్తి అంతస్తులకంటే ప్రేమించిన వాడి సన్నిధి తనకు పెన్నిధి అని నమ్మి తను ప్రేమించిన అతనితో వెళ్లిపోయింది. స్నేహితుల సమక్షంలో తను ప్రేమించిన దివాకర్‌ను గుళ్ళో పెళ్లి చేసుకుంది అపర్ణ. ఆ గర్భ శ్రీమంతురాలైన ఆమె తన కోసం అన్నీ త్యజించి రావటం దివాకర్‌ను ఆనందపరిచినా, అతడిలో పట్టుదలకు అది నాంది అయింది. అతన్నే నమ్ముకొని వచ్చిన అపర్ణకు సుఖమైన జీవితం ప్రసాదించాలని మనసులోనే నిర్ణయం తీసుకున్నాడు. స్వంతంగా కాంట్రాక్టులు చేస్తూ, ఒక ఫ్యాక్టరీని కూడా స్థాపించి అహర్నిశలు శ్రమించటం అలవాటు చేసుకున్నాడు.

ఈ కారణంగా అతడు అపర్ణపట్ల యిదివరకటిలా ప్రవర్తించలేక పోతున్నాడు. అతడి ధ్యేయం ధనార్జన అయింది.

ఆలోచిస్తూ ఆ రాత్రి నిద్రకు దూరమైంది అపర్ణ... భర్త ఎంతగా మారిపోయాడు... భార్యాభర్తల అనుబంధానికి అర్థం యిదేనా? శరీరంలో కోర్కె జనించినపుడు దాన్ని తీర్చుకోవడంతో ఈ బంధం నిలబడుతుందా? మనసుతో పని లేదా? మనసులో స్పందన కలగని నాడు ఈ శరీరాల కలయిక సంతృప్తినిస్తుందా? ఒక యాంత్రికమైన చర్యగా అనిపిస్తుందే తప్ప అనుభూతితో మనసు పరవశం చెందగలదా?

అ క్షణంలో అపర్ణకు తను ఇటీవల చదివిన ఒక నవలలోని వాక్యాలు గుర్తుకొచ్చాయి.


"శృంగార రణరంగానికి తనూలతకు ఆహ్వానం పలికే కాలింగ్‌బెల్ మనసు. ఆ మనస్సు స్పందించని నాడు, రసానుభూతితో మనసు పులకించని నాడు అది శరీర కండరాల రాపిడి అవుతుందే తప్ప నిజమైన శృంగారం, అనిపించుకోదు."

ఎంత చక్కగా చెప్పాడు ఆ రచయిత... శృంగారంలో శరీరం కంటె మనసు ప్రాధన్యత వహిస్తుందని ఎంతమంది గ్రహించగలరు? మనసు ఆ చర్యకు సంసిద్ధత పలికితే తనువుకెంత పులకింత, సంతృప్తి! ఆ క్షణంలో పలికే ప్రతిమాట, కలిగే ప్రతి స్పర్శ తనువులో విరహాగ్నిని రగిలించి సంతృప్తిని నరనరాల్లో ప్రవహింపచేస్తుంది. మనసులో ఆ కోరిక, భావన, పులకింత లేనప్పుడు ఈ క్రీడా శరీరం అలిసిపోవటానికి తప్ప మనసుని మురిపించగలదా?

ఇలాంటి ఆలోచనలతో ఆ రాత్రి చాలాసేపు మేలుకునే వుంది అపర్ణ. అప్పుడే ఆమె మనసు ఒక నిర్ణయాన్ని తీసుకుంది. తను చదువుకున్నది, భర్తను ప్రేమించి పెళ్ళి చేసుకున్నది.

తన మనసుని విప్పి భర్తకు చెబితే తామిద్దరి మధ్య ప్రస్తుతం ఏర్పడివున్న ఈ అగాథం దానంతట అదే తొలగిపోతుంది.

"తనువుని శృంగార క్రీడకు పిలిచే కాలింగ్ బెల్ లాంటి మనసు యొక్క ప్రాధాన్యతను గురించి దివాకర్‌తో చెప్పాలి!" అని నిర్ణయం తీసుకున్న అపర్ణ ఆ తర్వాత ప్రశాంతంగా నిద్రపోయింది! ◆



## ఇరకాటంలో పడ్డ దర్శకుడు

'రాజ్ కంవర్' దర్శకుడిగా నిలదొక్కుకోటం వెనుక 'దివ్యభారతి' హస్తం వుందటఆమె వల్లనే అతనికి 'దీవానా' చిత్రం లభించింది. అది సూపర్ హిట్ అవ్వటంతో ఆమెనే హీరోయిన్‌గా తీసుకొని 'కర్తవ్య, లాడ్లా' చిత్రాలు మొదలు పెట్టాడు. అవి సగానికి పైగా పూర్తయ్యాయి కూడా. ఇప్పుడు ఆమె హఠాత్తుగా మరణించటంతో అతను ఇరకాటంలో పడ్డాడు. లాడ్లాలో జూహీని మార్చాడు కానీ కర్తవ్యలో ఏం చెయ్యాలో తెలియటంలేదట!



## ఇప్పటికీ యువకుడే!

ఎవర్‌గ్రీన్ హీరో నిర్మాత దర్శకుడు 'దేవానంద్' ఇప్పటికీ యువకుడే అనిపిస్తున్నాడు. ఈ మధ్య 'సెంటర్ హోటల్'లో 'ఫిల్మ్ ఫేయిర్ అవార్డ్స్' ఫంక్షనులో 46 సం.రాల పాటు సినిమారంగానికి సేవ చేసినందుకుగాను 'రాజ్ కపూర్ అవార్డు'ను ప్రకటించారు. అతనా వేదిక మీదకు వస్తూ 'సిమ్మీ గరేవాల్'ను తన 'దేవి' అని సంబోధించాడు. 1962లో ఆయన తీసిన 'తీన్ దేవియా' చిత్రంలో ఆమె ఒక పాత్ర వేసింది. ఆ చిత్రం నిన్ననే తీసినట్టుందని చిలిపిగా అన్నాడు.